



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 9 సెప్టెంబర్ 2025పేజీలు 8


వడ్డించేవాడు మనవాడైతే ఏ వరుసలో కూర్చుంటే ఏముంది అన్నట్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులు మనవాళ్ళైతే దోపిడీ చేసినా ఎవరు అడుగుతారనే ధీమా...తాజాగా బెంజి సర్కిల్ ఎగ్జిబిషన్ పై అధికారుల లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఎగ్జిబిషన్ నిర్వహించాలంటే దాదాపు 20 రోజుల ముందు నుంచి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే ప్రారంభించాల్సిన పరిస్థితి. కాని ఆగస్టు 3 వ తేదీనే ఎటువంటి అనుమతులు లేకుండానే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించేసినా అధికారులు చోద్యం చూశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం గడువు ముగిసినా ఇంకా కొనసాగుతుండడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.




## బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ అనుమతుల్లో

# అవకతవకలు?

**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ప్రధానంగా విఎంసి అధికారులపై పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్‌కు నగదు చెల్లించకుండా సిఎంవోహెచ్ శానిటేషన్ సిబ్బందిని ఎగ్జిబిషన్‌లో చెత్త సేకరణకు పంపకూడదు. కాని కార్పొరేషన్‌కు డబ్బులు కట్టకుండానే 3వ తేదీ నుంచి 24 వ తేదీవరకు విఎంసి సిబ్బందిని ఎగ్జిబిషన్‌లో ఉపయోగించడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఎగ్జిబిషన్‌లో శానిటేషన్ సిబ్బంది ని ఉపయోగించుకోవాలంటే రోజుకు 4 వేల రూపాయలు విఎంసికి కట్టాల్సి ఉంటుంది. కాని ప్రజా ప్రతినిధుల సిఫార్సుతో రోజుకు 2 వేలు రూపాయలు కట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. దాంతో పాటు ట్రేడ్ లైసెన్స్ కట్టాల్సి ఉంటుంది. కాని ట్రేడ్ లైసెన్స్ కూడా కట్టలేదని ప్రచారం జరుగుతుంది. గత నెల 3వ తేదీ నుంచి 24వ తేదీవరకు రోజుకు

- ఒక్కొక్కటిగా బయటకొస్తున్న అధికారుల లీలలు
- ఆగస్టు 1 నుంచి 24 వ తేదీ వరకు అనధికారికంగా ఎగ్జిబిషన్ నిర్వహించినా నో యాక్షన్
- ఎగ్జిబిషన్‌కు ఏడు రోజులు పర్మిషన్ ఇచ్చి వండర్ క్రియేట్ చేసిన సిఎంవోహెచ్
- గడువు ముగిసినా కొనసాగుతున్న ఎగ్జిబిషన్
- పట్టించుకోని అధికార యంత్రాంగం

వివరాలు 2లో

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

# డాక్టర్ హసీమ్ బేగ్



వివరాలు 2లో..

# జిల్లాలో యూరియా కొరత లేదు

- అత్యంత పారదర్శకంగా ఎరువుల సరఫరా
- క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్న అధికారులు
- వదంతులు నమ్మొద్దు.. కంట్రోల్ రూమ్ ద్వారా వాస్తవ సమాచారం పొందొచ్చు
- విజయవంతంగా ఎరువులపై జన జాగృతి కార్యక్రమం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 2లో...

## చంద్రబాబు అండతో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని భూదందా

- రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములపై కూటమి సర్కార్ కన్ను
- కూటమి సర్కార్ దుర్మార్గాలను హిందూ సమాజం సహించదు
- సనాతన ధర్మ పరిరక్షకుడినినే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించాలి
- బీజేపీ, విహెచ్‌పీలు ఈ దేవాలయ భూముల స్వాహాను అడ్డుకోవాలి
- మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

2

# మెడికల్ కాలేజీలను ఎక్కడా ప్రైవేటీకరణ చేయడం లేదు

- పిపిపి పద్ధతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నాం
- వైసీపీ నేతలు తప్పుడు ఆరోపణలనే నమ్ముకున్నారు
- మెడికల్ కాలేజీలపై వైసీపీ ఆరోపణలు అర్థరహితమన్న మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)

### బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ అనుమతుల్లో అవకతవకలు ?

2 వేల రూపాయలు కూడా కట్టలేదు. లక్ష రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ కూడా చేయలేదు. బయట నుంచి ఒత్తిడి రావడంతో అధికారులు రంగం లోకి దిగి 3 వ తేదీ నుంచి నెల రోజుల పాటు అంటే ఆగస్టు 31 వ తేదీ వరకు 62 వేల రూపాయలు కట్టినట్లు సమాచారం. దాంతో 1 లక్ష రూపాయలు కూడా ఫిక్స్ డ్ డిపాజిట్ చేసినట్లు సమాచారం. అయితే ఎగ్జిబిషన్ నిర్వాహకులు డబ్బులు చెల్లించడంతో 25 వ తేదీనుంచి అధికారికంగా 31 వ తేదీ వరకు సిఎంవోహెచ్ శానిటేషన్ పరంగా అనుమతులను మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

**అందుబాటులోకి రాని సిఎంవోహెచ్**

సాధారణంగా చెత్త పన్ను కట్టకుంటే రోజుకు పదిసార్లు తిరిగే అధికారులు ఒక పెద్ద ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నా అందులో అనుమతులు లేకుండా రన్ చేస్తున్న సిఎంవోహెచ్ చూసీ చూడనట్లుగా వదిలేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా సర్క్యులర్ బయటపడడంతో విఎంసి అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఎగ్జిబిషన్ అధికారుల లెక్కల ప్రకారం 31తోనే ముగిసినా ఇప్పటిదాకా ఇంకా కొనసాగుతున్నప్పటికీ విఎంసి సిబ్బంది ఎగ్జిబిషన్ లో పనిచేయడం వెనుక ఎవరి పాత్ర ఉందనే చర్చ కొనసాగుతుంది. ఇదే వ్యవహారంపై సిఎంవోహెచ్‌ను **నేటి దినపత్రిక సూర్య** ప్రతినిధి వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాకపోవడం కొసమెరుపు. చూడాలి మిగతా డిపార్ట్ మెంట్‌లకు సంబంధించి అనుమతులు ఉన్నాయో లేదో అనేది...

### రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతు నిరంతరం సాటి వారి క్షేమం కోసం పరితపించే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి డాక్టర్ హసీమ్ బేగ్ అన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యక్రమాల్లోనే కాకుండా పలు సేవా కార్యక్రమాల్లో కూడా విరివిగా పాల్గొంటూ అందరికి ఆదర్శంగా హసీమ్ బేగ్ నిలిచారన్నారు. కష్టించి పని చేసే వారికి, తోటి వారికి సాయం చేయాలనే ధృఢ నిశ్చయంతో ఉన్నవారికి పదవులు వాటంతట అవే వెతుక్కుంటు వారికి చేరుకుంటాయని, దానికి నిదర్శనం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం అవ్వడమేనని అన్నారు. అనంతరం డాక్టర్ హసీమ్ బేగ్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతలను అందరు మెచ్చుకునే విధంగా పని చేస్తానని, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి చేయగలిగినా సేవనంత తప్పకుండా చేసి తీరుతానని అన్నారు. ఈ సందర్భంగా తనను నమ్మి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలకు మంచి పేరు తెస్తానని తెలిపారు.

# మెడికల్ కాలేజీలను ఎక్కడా ప్రైవేటీకరణ చేయడం లేదు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పిపిపి పద్దతిలో అభివృద్ధి చేయడానికి, ప్రైవేటు పరం చేయడానికి మధ్య తేడా తెలియని అజ్ఞానులు వైసీపీ నేతలు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్దతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తుంటే.. చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మచిలీపట్నంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో అధ్వాన్నంగా తయారైన వ్యవస్థల్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా క్రమబద్ధీకరిస్తున్నాం. ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు అందించేందుకు చిత్తశుద్ధితో శ్రమిస్తున్నాం. కూటమి హయాంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అండ్ బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ఎక్కడా ప్రైవేటీకరణ చేయడం లేదని, పిపిపి పద్దతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నాం. దాతల సహకారంతో మెడికల్ కాలేజీల నిర్మాణం గురించి మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లలో ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మచిలీపట్నం మెడికల్ కాలేజీని వైసీపీ హయాంలో కేవలం 30% పనులు చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక 55% పనులు పూర్తి చేశాం. జగన్ రెడ్డి నామమాత్రంగా క్లాసులు ప్రారంభించగా, మేము పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభించాం. వైసీపీ పాలనలో పీజీ కోర్సులకు నిధులు కూడా దారి మళ్లించారు. మచిలీపట్నం ప్రజలకు ఉన్నత వైద్య విద్య అందించడం మాకే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ పాలనలోనే 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించాం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. జగన్ రెడ్డి ఎన్ని ఏర్పాటు చేశారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. 17 కాలేజీలు అంటూ హడావుడి చేస్తున్న వైసీపీ నేతలు వాటిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సామాజిక సంక్షేమం గురించి వైసీపీ నేతలకు జగన్ రెడ్డికి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 64 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం.



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నుండే పెంచిన పెన్షన్లను అమలు చేస్తూ.. జులైలో ఒక్కొక్కరికి రూ.7000 అందించాం. దివ్యాంగులకు రూ.6000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున అందించాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 48 లక్షల మందికి, తల్లికి వందనం పథకాన్ని 67 లక్షల మందికి అందించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను పక్కాగా అమలు చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని పకడ్బందీగా అమలు చేస్తుంటే.. మాట తప్పి మడమ తిప్పిన జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నాడు. అసలు సంక్షేమం గురించి మాట్లాడే అర్హతే జగన్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రజలకు ఎలా మేలు చేయాలా అని కూటమి ఆలోచిస్తుంటే.. ప్రజల్ని తప్పుదోవ పట్టించడం, దుష్ప్రచారం చేయడంపై వైసీపీ నేతలు దృష్టి సారించినట్లున్నారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం మొత్తం బయటకు వస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వంపై నిందలేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లోగిశెట్టి స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దేవరపల్లి అనిత, మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్,మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె నాని, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు..

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, అత్యంత పారదర్శకంగా, ప్రణాళిక ప్రకారం అన్నదాతలకు అండగా నిలబడుతూ అవసరానికి తగ్గట్లు ఎరువులు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ తమ సమీపంలోని సొసైటీలో అందుబాటులో ఉన్న ఎరువులు, వచ్చే వారం రోజుల్లో కొత్తగా వచ్చే ఎరువులు, పంట దశను బట్టి ఎరువుల మోతాదు తదితర అంశాలతో పాటు నానో యూరియా ప్రయోజనాలను కూడా ఇంటింటికీ వెళ్లి అధికారులు, సిబ్బంది వివరించినట్లు తెలిపారు. గతేడాది ఖరీఫ్‌తో పోల్చితే ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని, దీనికి తగ్గట్లు యూరియాకు కూడా డిమాండ్ పెరిగిందని, ఇటీవల వర్షాలు కూడా బాగా పడటం వల్ల ఒక్కసారిగా డిమాండ్ అధికమైందని వివరించారు. అయినా ఎక్కడా ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తోందని, ఆ సమాచారాన్ని రైతులకు అందిస్తూ పంపిణీ పరంగా సమస్యలు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులతో కూడిన బృందాలు కూడా రైతులకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది ఒకేసారి వచ్చిన సందర్భంలో రైతులు లైన్లలో ఉండి క్రమశిక్షణతో యూరియా తీసుకోవడం జరుగుతోందని.. అయితే ఆ ఫొటోలు ఆధారంగా యూరియా లేదు అంటూ కొందరు సోషల్



మీడియాలో వదంతులు సృష్టిస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. ఎరువులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), పీఏసీఎస్‌లను సంప్రదించాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) నంబరులో సంప్రదించాలన్నారు. ఒకవేళ ఎరువులు మార్గమధ్యంలో ఉంటే టోకెన్లు ఇచ్చి.. ఎరువులు చేరుకోగానే అందించడం జరుగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, సేంద్రియ ఎరువుల స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైతులతో ముచ్చటించి సాగు విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించే ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చంద్రబాబు అండతో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని భూదందా

**రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములపై కూటమి సర్కార్ కన్ను**

**ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గోల్ఫ్ క్లబ్ ముసుగులో కాజేసే యత్నం**

**వెంకటేశ్వరస్వామి భూములను అన్యాక్రాంతం కానివ్వం**

**కూటమి సర్కార్ దుర్మార్గాలను హిందూ సమాజం సహించదు**

**సనాతన ధర్మ పరిరక్షకుడినని పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించాలి**

**బీజేపీ, విహెచ్‌పీలు ఈ దేవాలయ భూముల స్వాహాను అడ్డుకోవాలి**

**మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్**

**విజయవాడ, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వర్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు. ఆలయ భూములను కాజేసేందుకు రాత్రికి రాత్రే చదును చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం దారుణమని అన్నారు. చంద్రబాబు అండతో, ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న ఈ దురాగతాన్ని న్యాయపోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విలువైన ఆలయ భూములను పద్ధతి ప్రకారం తమ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందని మండిపడ్డారు. మచిలీపట్నంలోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌లకు ఎలా కేటాయిస్తారు.? గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో శిధిలావస్థకు చేరిన ఈ ఈ ఆలయ అభివృద్ధికి రూ.1.80 కోట్లు కేటాయించి వైయస్ జగన్ జీర్ణోద్ధరణ చేశారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం విలువైన ఆ ఆలయ భూములు కబ్జా చేసేందుకు కలెక్టర్‌ని అడ్డం పెట్టుకుని పావులు కదుపుతోందని రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకిచ్చిన ఈ భూముల్లో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో రాత్రికిరాత్రే కంకర, మట్టి, ఇసుక తరలించి లెవలింగ్ చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ భూకేటాయింపులను హిందూ ధర్మపరిరక్షణ సంఘాలు చూస్తూ ఊరుకోమని, ఒక్క గజం భూమి కూడా కబ్జా కానివ్వమన్నారు. ఈ భూముల వ్యవహారంపై అవసరమైతే న్యాయస్థానాల్లోనే వైయస్సార్‌సీపీ పోరాడుతుందన్నారు. అదేవిధంగా మచిలీపట్నంలో గొడుగుపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిని దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగా 35 ఎకరాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పేరిట, మరో 5 ఎకరాలను గోల్ఫ్ క్లబ్ ఏర్పాటు పేరిట భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించాలని సూచిస్తూ స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయడం




అనుమానాస్పదంగా కనిపిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు అండతో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో కలెక్టరే ఈ భూపందేరం వ్యవహారాన్ని దగ్గరుండి నడిపిస్తున్నారన్నారని ఆరోపించారు. కూటమి నాయకులు ఆలయ భూములను కాజేస్తున్నారని మేం చేసే ఆరోపణలు కాదని, విజయవాడ ఉత్సవ్ పేరుతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం దేవాదాయ శాఖ భూములిచ్చే యడాన్ని వైయస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేసుకునే బీజేపీ నాయకులు, ఆలయ భూములను అప్పనంగా కట్టబెట్టేస్తుంటే చోద్యం చూడటం ఆశ్చర్యకరమైన విషయమని, దీనికి బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# దివిసీమ వాసులకు సాఫల్య పురస్కారాలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్( ఇండియా) జాతీయ సమావేశాల్లో భాగంగా దివి ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు జీవిత సాఫల్య పురస్కారాలు అందుకున్నారు. విజయవాడలో పెన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ జె యు జాతీయ కార్యవర్గ సమావేశాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం వివిధ రంగాల్లో రాణించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే వారికి యూనియన్ గుర్తించి పురస్కారాలు అందించింది. నాగాయలంక గ్రామం నుంచి స్వశక్తితో ఇన్ఫ్రా రంగంలో దేశంలోనే అగ్రగామి సంస్థల్లో ఒకటైన లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ కంపెనీ అధినేతగా ఎదిగి ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గడ్డిపాటి శ్రీనివాసరావు( జీఎస్ రావు)కు జీవిత సాఫల్య పురస్కారం లభించగా ఆయన తరుపున ఆరెస్సెస్ జిల్లా ప్రముఖ్ కోనేరు బలరాం పురస్కారాన్ని అందుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విక్కుర్తి సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. తీర ప్రాంత గ్రామమైన పర్రచివర గ్రామంలో పుట్టి స్వశక్తితో బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతగా ఎదిగి రెడ్ క్రాస్ ద్వారా జిల్లాలో విశేష సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బొండాడ రాఘవేంద్రరావు కు సాఫల్య పురస్కారం లభించింది.. జర్నలిజంలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు విశేష సేవలు అందించిన కొత్తపల్లి భుజంగరావు (ఆంధ్రజ్యోతి), ధీవి సారంగపాణి అయ్యం గార్, సింహాద్రి కృష్ణప్రసాద్‌లకు జీవిత సాఫల్య పురస్కారాలు లభించాయి. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ, ఆర్జేడీ టెల్లా కస్తూరి, యూనియన్ నేతలు నాగేశ్వరరావు, బడే ప్రభాకర్, గరికిపాటి వెంకట సాంబశివరావు గడ్డిపాటి సుధీర్ బాబు, అప్పికట్ల శ్రీనివాసరావు,తోట భావనారాయణ కోట సుబ్బారావు, బాల దుర్గా రామ ప్రసాద్, లేబాక నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

# రక్షణ కల్పించాలి

## సీపీని ఆశ్రయించిన నూతన వధూవరులు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కల్పించాలని నూతన వధూవరులు సోమవారం విజయవాడ సీపీని ఆశ్రయించారు. ఈనెల 5వ తేది గుంటూరు జిల్లా, తాడేపల్లి లోని సాయి బాబా దేవస్థానం లో ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కల్పించాలని నూతన వధూవరులు సోమవారం విజయవాడ సీపీ కార్యాలయాని ఆశ్రయించారు. నిడమర్రు పంచాయితీ కృత్తివెన్ను మండలానికి నికి చెందిన బొమ్మిడి. మౌనిక (18) బస్వాని. బాలుడు (24).కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధి కి చెందిన బొమ్మిడి.మౌనిక, బస్వాని బాలుడు నిడమర్రు పంచాయతీకి చెందిన ఇరువురు కొంత కాలంగా ప్రేమించుకున్నారు. ఇద్దరి కులాలు ఒకటే కావటం, దగ్గరి బంధువులు కావడంతో కానీ పెద్దలు అంగీకరించకపోవటం తో ఇంటి నుంచి వెళ్ళిపోయి ప్రేమ వివాహం చేసుకున్నామన్నారు. అబ్బాయి తల్లిదండ్రులను కృత్తివెన్ను పోలీసులు పిలిపించటం తో తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని, ఇద్దరం మేజర్ లు కావటంతో ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్నామని విజయవాడ పోలీసులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయంలో ని గ్రీవెన్స్ అధికారులు కృష్ణా జిల్లా యస్పి కార్యాలయానికి వెళ్లాలని అక్కడ న్యాయం జరుగుతుందని సూచించారు.ప్రేమ వివాహం చేసుకున్న ప్రేమజంటకు యువతి కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తుగా పోలీసులను ఆశ్రయించామన్నారు ప్రేమ జంటకు మద్దతుగా వచ్చిన పెద్దలు మురళి, ఫణి ఇద్దరూ మేజర్లు కావడంతో చట్టప్రకారం వారి సొంత నిర్ణయం తీసుకునే హక్కు ఉండడంతో పోలీసుల సమక్షంలో వారి పెద్దలను పిలిచి మాట్లాడి వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జీకే మాస్టారుగా పరిచయమున్న తుంగల చంద్రశేఖర రావు మాస్టారును ఎస్ వి డ్రై క్లీనర్స్ యజమాని గరికిపాటి వెంకటేశ్వరరావు (పెద్ద బ్బాయ్) మిత్ర బృందం దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎస్ వీ డ్రై క్లీనర్స్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో నవజీవన్ విద్యాసంస్థల డైరెక్టర్ కొండవీటి ఈశ్వరరావు కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని చంద్రశేఖర రావు మాస్టారును పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 లో ఉద్యోగం సాధించిన చంద్రశేఖర్ 29 సంవత్సరాలలో విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దారు అన్నారు. విద్యార్థులతోపాటు గ్రామస్తులు సైతం మా పాఠశాలలోనే ఉండాలి అని కోరుకునే వారు అన్నారు ఉపాధ్యాయ వృత్తిలో 29 సంవత్సరాలలో కేవలం రెండు బదిలీలతో పనిచేసిన ఉపాధ్యాయులు ఎవరు లేరు అన్నారు ఉద్యోగం సాదించక ముందే జనరల్ నాలెడ్జిలో మంచి ప్రావీణ్యం చూపి జీకే మాస్టారుగా పేరొందారు అన్నారు. ఇప్పటికే విద్యార్థుల పట్ల చంద్రశేఖర రావు చేసిన సేవలకు జాతీయ స్థాయి అవార్డు రావాల్సి ఉందన్నారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్ చింతలపూడి బాల భాస్కరరావు గరికిపాటి కృష్ణారావు వెంకటేశ్వర రావు మిత్రబృందం చంద్రశేఖర రావు మాస్టారు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు అబద్ధపు ప్రచారం నమ్మొద్దు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పరిసర ప్రాంతాల్లో రైతులకు యూరియా ఎటువంటిది కొరత లేదని అబద్ధపు ప్రచారం నమ్మొద్దని రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం పడిగాపులు పడకుండా యూరియాను అన్ని సొసైటీల ద్వారా అధికారుల పర్యవేక్షణ లో రైతులకు పంపిణీ మైలవరం లో ఫర్టిలైజర్స్ షాపులకు యూరియా దిగుమతి రైతుల పొలం పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డుతో బయోమెట్రిక్ ద్వారా యూ రియాను పంపిణీ చేస్తున్న షాప్ యజమానులు యూరియా కొరత లేకుండా అధికారులతోను నాయకులతోనూ సమన్వయం చేస్తూ ఆదివారం కూడా రైతులకు యూరియాను అందించిన అధికారులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు స్థానిక రైతులు తెలిపారు.



## దివిసీమ గాంధీ మండలికి కూటమి నేతలు నివాళి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక వంతెన సెంటరులోని కృష్ణారావు విగ్రహానికి పీఏసీఎస్ అధ్యక్షులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల కమిటీ, గాంధీక్షేత్రం కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీక్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, కూటమి నాయకులు బండే రాఘవ, జీవీ నగరాయలు, ఘంటసాల కన్నయ్య, లింగం బాబూరావు, అన్నపరెడ్డి రామదాసు, ముళ్లపూడి శ్రీనివాసరావు, గరికపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ మంచి గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా, గెలాక్సీ ట్యాబ్ ఎస్11ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఇప్పటివరకు అత్యంత తెలివైన, అధునాతన టాబ్లెట్ అనుభవాన్ని అందిస్తుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్, ప్రో-గ్రేడ్ హార్డ్‌వేర్‌నుపెద్ద స్క్రీన్ కోసం ఆప్టిమైజ్ చేసిన అనుభవాలతో కలపడం ద్వారా ప్రయాణంలో అప్రయత్నమైన ఉత్పాదకత కోసం నిర్మించబడింది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా ఇప్పటివరకు వచ్చిన గెలాక్సీ ట్యాబ్‌లలో అత్యంత సన్ననిది. పనితీరులో రాజీ పడకుండా, ఇది ఒక ప్రీమియం టాబ్లెట్ ఎలా ఉండగలదో చూపించడానికి సన్నని ఫార్మ్ ఫ్యాక్టర్‌ను మించిపోతుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్11 అల్ట్రా కేవలం 5.1 మిమీ మందం, 692 గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది.

## టి. కొత్తపాలెం సమీపంలో గుర్తుతెలియని మృతదేహం



**నాగయలంక సెప్టెంబర్/8 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో ప్రధాన సాగునీటి పంట కాలువలో గుర్తు తెలియని45-50సం.రాలు మధ్య వయుస్సు ఉన్న చనిపోయి కుళ్ళుటకు సిద్దంగా ఉన్న మగ మనిషి వ్యక్తి, మృతదేహం నీటిలో తేలియాడుతూ ఉండగా,వీఆర్వో, సమాచార నిమిత్తం, ఇరిగేషన్ లస్కర్,పెనుముడి కోటేశ్వరరావు, సమాచారము నిమిత్తం నాగాయ లంక ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఐ చాణిక్య,నాగాయలంక పోలీస్ స్టేషన్ రైటర్, సిబ్బంది నాగాయలంక గ్రామపంచాయతీ లో విధులు నిర్వహించు నంబూరి. వీరయ్య, పంట కాలువలో కొట్టుకుని వెళ్తున్న మృతదేహాన్ని వెలికి తీసి అవనిగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ లో సమాచారం నిమిత్తం ఉంచి నారు.ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరి కైనను, సమాచారం తెలిసిన, గుర్తు పట్టిన, వారు సంబంధిత వివరాలను నాగాయలంక సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ 94407 96469, కోడూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9440796468, కు గాని, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9440796466, కు సంప్రదించి,తగిన సమాచారము ఇవ్వవలసిందిగా కోరియున్నారు.

## పెనుగంచిప్రోలు ధర్మ, విద్యాదాత స్వామి గోపాలరావు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 8,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో కళావేదిక పనులను సొంత నిధులతో ప్రారంభించారు. ఆదివారం చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ఉదయమే ఇసుక తోలించిన ఆయన సోమవారం నాడు నిర్మాణ పనులను ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావుతో కలిసి మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన పనుల గురించి ఉపాధ్యా యులు చెప్పారని, తన మనసుకు నచ్చే విద్య అభివృద్ధి కోసం తాను సొంత నిధులను ఖర్చు పెడతానని తెలిపారు. చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని పిల్లలకు ఆశీస్సులు అందజేశారు.సోమవారం స్వామి గోపాలరావు పుట్టినరోజు కూడా కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన పాఠశాల లోని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ తీపి పదార్థాలు పంచిపెట్టడం జరిగింది. హెచ్ఎం నక్కా బాబురావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గోపాలరావును ఘనంగా సన్మానించారు.

## పుప్పాల ప్రసాద్ ని పరామర్శించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు పుప్పాల ప్రసాద్ ని పరామర్శించిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఇటీవల పుప్పాల ప్రసాద్ తండ్రి స్వర్గస్తులైన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు డివిజన్ ఇంచార్జ్ కొండ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం 59వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలను కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా కృష్ణాజిల్లా కలెక్టరు డి.కె. బాలాజీ పాల్గొని అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ గోడ పత్రికను కలెక్టరు ఛాంబర్లో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరు డీ కే బాలాజీ మాట్లాడుతూ ఈ సంవత్సరము ఉల్లాస్ కార్యక్రమములో 73,237 మంది నిరక్షరాస్యులను లక్ష్యముగా చేసుకొని అక్షరాస్యతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరం అనగా 2024-25 'ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొని బాగా పని చేసినటువంటి 14మంది వాలంటీర్ టీచర్లకు ప్రశంస పత్రాలు అందజేసారు. అదే విధంగా 2025-26 విద్య సంవత్సరం కూడా ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి 100% అక్షరాస్యత సాధించాలని కోరారు. తదుపరి వయోజన విద్యా ఉపసంచాలకులు ఎండి. హాజీబేగ్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కార్యాలయం నుండి ర్యాలి నిర్వహించారు. వయోజన విద్యా సిబ్బంది, ఉల్లాస్ కార్యక్రమ వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు తక్షణ న్యాయం అందించగలం...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తమ సమస్యను చెప్పుకోవ డానికి వచ్చే ప్రజా ఫిర్యాదుల పట్ల సహానుభూతి ప్రదర్శిస్తే ఆ ఫిర్యాదుకు తక్షణమే పరిష్కారం చూపించి బాధితులకు న్యాయం అందించగలమని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అన్నారు. మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో ప్రజలు వారి యొక్క సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకురాగా, జిల్లా ఎస్పీ వారితో స్వయంగా మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకుని వాటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక స్వీకరించిన ప్రతి ఫిర్యాదు గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కారం చూపించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 7 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 3, ఇంజనీరింగ్ 2, రెవిన్యూ 1,ఎస్టేట్ 1 మొత్తం కలిపి 7 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి

# సకాలంలో సజావుగా పరిష్కరించాలి..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సజావుగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మెప్మా పీడీ సాయిబాబు, డి.ఎస్.పి సిహెచ్ రాజా లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 152 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి **వివరాలు ఇలా ఉన్నాయి:** కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం దీవి పరిరక్షణ సమితి అధ్యక్షులు మాసాబత్తుల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి సాన వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న గొల్లపాలెం దీవి సముద్రం, కొత్త కాలువ పాత ఉప్పుటేరు వలన విపరీతమైన కోతకు గురై కొన్ని ఎకరాల భూములు సముద్రంలో ఉప్పుటేరులో కలిసిపోయాయని ఈ దీవికి సముద్రం ముఖ ద్వారాలు వద్ద నిరంతరం డ్రెడ్జింగ్ చేయాలని కొత్త ఇంటి ఛానల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం కోసం కాకినాడ ఉప్పాడ బీచ్‌లో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద రాళ్లతో గొలుసుకట్టుగా ఉండే విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన దారుణంగా ఉన్న రహదారులను బాగు చేయాలని తదితర ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందుకున్న మీకోసం అర్జీలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇదివరకు సూచించిన విధంగా సజావుగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో 28,572 అర్జీలు అందగా 26,488 అర్జీలు పరిష్కరించడం జరిగిందని, 283 అర్జీలు తిరిగి తెరిచారని, వాటిని కలుపుకొని ఇంకను 1,801 అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కొందరు జిల్లా అధికారులు ఇంకను 70 అర్జీలను ఇప్పటివరకు చూడకపోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ పై వస్తున్న ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి వివరణలు వార్తాపత్రికలకు పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిఆర్డిఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్, డిపిఓ అరుణ, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డిఎస్ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ కేంద్రమైన పెనమలూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ నిల్వగది,, మందుల విభాగాన్ని, సేఫ్ డెలివరీ క్యాలెండరు చార్టును పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. ఆరోగ్య కేంద్రానికి రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని, కాన్పులు ఎన్ని జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా వైద్యులు సాయి లలిత, రాజా సమాధానం చెబుతూ రోజుకు 100 నుండి 150 మంది దాకా రోగులు వస్తున్నారని, నెలకు ఒక కాన్పు జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గంగూరు పవర్ స్టేషన్ నివాసి నలబల వెంకటేశ్వర్లుతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి సరిగా ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎందుకు వచ్చావు అని అడగగా అతను రక్త పరీక్షలు చేసుకునేందుకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్ డీ ఓ బి ఎస్ హేలా షారోన్ పాల్గొన్నారు.

## యూరియాపై ఎలాంటి ఆందోళన చెందవద్దు

**అవసరానికి తగ్గట్టుగా యూరియా సరఫరా చేస్తున్నాం**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో యూరియా సరఫరాపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరానికి తగ్గట్టుగా సరఫరా చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి జిల్లాలో రైతులకు సరఫరా చేస్తున్న యూరియా, లభ్యత వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ నుంచి నేటి వరకు 3,180 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలుపుతూ ఈ రోజు సోమవారం రాత్రికి 1,371 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదని, మరో రెండు రోజుల్లో ఇంకొక 1,200 మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిన్న ఆదివారం నాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ జిల్లాలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అనంతరం జిల్లాకు అదనంగా 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని ప్రభుత్వాన్ని కోరటం జరిగిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన యూరియా సరఫరాకు అంగీకరించినట్లు తెలిపారు. రానున్న పది రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా కొనసాగుతుందని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని రైతులను కోరారు.



## సర్ప ప్రతిమ, చంద్ర బింబల ప్రతిమలు వితరణ చేసిన గోపు సత్యనారాయణ దంపతులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా కానూరు పంచాయతీలోని శివాలయం వద్ద చంద్రగ్రహణం దోష నివారణ కార్యక్రమాలు చేసిన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగ్రహణం దోషలు అన్ని తొలగిపోవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దానాలు అభిషేకాలు పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్‌పై కలెక్టర్‌కి ఫిర్యాదు



**మున్సిపల్ ప్రహరీ గోడ కూలగొట్టి డబ్బా కొట్టు పెడితే తీయించలేని చైర్మన్**

**మున్సిపల్ భవనాన్ని ఎలా నిర్మించగలడు?**

**కలెక్టర్ కి,మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్**

**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పురపాలక సంఘం పాత భవనాన్ని కూల్చివేత ప్రక్రియను ఆపాలని మున్సిపల్ అధికారులకు పిజిఆర్ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ కి జగ్గయ్యపేట 5 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రహరీ గోడ కూలగొట్టి డబ్బా కొట్టు పెడితే తీయించలేని చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ భవనాన్ని ఎలా నిర్మించగలడు అని ఆయన ఏద్దేవా చేసాడు. మున్సిపల్ కార్యాలయం చరిత్ర కలిగినటువంటి గ్రామ పంచాయతీగా నగర పంచాయతీగా ఆ తర్వాత పురపాలక సంఘం కార్యాలయంగా జగ్గయ్యపేట ప్రాంతానికి అనేక సేవలు అందించిన చరిత్ర కలిగిన రాజకీయ నాయకులు మహనీయులు వారి తీర్మానాల ద్వారా జగ్గయ్యపేటకు మంచినీరు కరెంటు లైన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు పునాదిగా ఉన్నటువంటి జగ్గయ్యపేట నడి సెంటర్లో ఉన్న పాత మున్సిపల్ భవనాన్ని ఉద్దేశపూర్వకంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులకు సమాచారం లేకుండా రాజకీయ అఖిలపక్ష పార్టీ నాయకుల సలహాలు, సంప్రదింపులు లేకుండా చట్ట వ్యతిరేకంగా ఈ భవనాన్ని కూల్చడానికి ప్రయత్నం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కి మున్సిపల్ కమిషనర్ కి పి జి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

గత కొద్ది నెలల క్రితం కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర పాత భవనాన్ని కూల్చి కొత్త భవనం నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు పంపించామని దానికి కూల్చివేతకు డిపిఆర్ ఎస్టిమేషన్ కొరకు కౌన్సిల్ అనుమతి కావాలని మా వద్ద కౌన్సిల్ తీర్మానాన్ని సభ్యులందరినీ కోరడం జరిగింది కానీ తాను దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయినా ఎటువంటి జీవో లేకపోయినా కనీసం లీజుదారుడుగా ఏదైనా సంస్థ వారు ఆన్లైన్ టెండర్ విధానం ద్వారా కూడా ఆ కొత్త భవనానికి ప్రతిపాదనలు అనుమతులు పొందలేదన్నారు. పైగా మున్సిపాలిటీకి రాబోయే రోజుల్లో ఏ విధంగా ఆదాయం ఉంటుంది ఎటువంటి భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రతిపాదనలు సభ్యులకు కూడా తెలియజేయకుండా రాత్రికి రాత్రే పాత మున్సిపల్ భవనంలో ఉన్న సచివాలయాన్ని ఖాళీ చేయించటం అందులో ఉన్న సామాగ్రిని తీసివేయడం జరిగిందన్నారు. అంటే ఏ క్షణమైన సరే మీరు ఆ భవనాన్ని పోల్చడానికి సిద్ధంగా ఉన్నారనే విషయం మాకు అర్థమైందన్నారు. ఒకవేళ దానికి నిధులు మీ దగ్గర ఉంటే రాతపూర్వకంగా చూపించండి లేదంటే ఆన్లైన్ టెండర్ ద్వారా ఏ సంస్థ ఎన్ని సంవత్సరాలు లీజుకి ఈ యొక్క స్థలాన్ని పొందిందో అఫీషియల్ గా కౌన్సిల్ ద్వారా చూపించి కౌన్సిల్ సభ్యులు అనుమతి ద్వారా నూతన భవన నిర్మాణం చేసుకుంటే మంచిదని అభివృద్ధికి పూర్తిగా మేము సహకరిస్తామని ఒక కౌన్సిల్ సభ్యుడిగా నేను కోరడం జరిగిందన్నారు. ఎందుకనగా జగ్గయ్యపేట మున్సిపల్ పురపాలక సంఘానికి ప్రతి సంవత్సరం వార్షిక ఆధ్యాయం సుమారుగా 4.5 కోట్లు కానీ ఆదాయానికి మించి నూతన భవనాల నిర్మాణం చేయాలంటే ఏదైనా ఒక సంస్థ ముందుకు రావాలి. అది కూడా చట్ట ప్రకారంగా ఆన్లైన్ టెండర్ ద్వారానే రావాలి కానీ ఏ ప్రతిపాదనలు ఏ సంస్థ ముందుకు రాకుండా ఇప్పటికిప్పుడే ఈ భవనాన్ని ఎందుకు కూల్చాలి అనుకుంటున్నారో చైర్మన్ రాఘవేంద్ర సమాధానం చెప్పాలి అన్నారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి లో చైర్మన్ గా కొనసాగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను పార్టీ మారగానే అభివృద్ధిని పక్కనపెట్టి తెలుగుదేశం కాంట్రాక్టర్లకు మద్దతుగా నిలుస్తూ నాసిరకం పనులు లాటరీ పద్ధతిలో టెండర్లు కాంట్రాక్టర్లకి దోచిపెట్టడం ఆ పనులపై పర్యవేక్షణ లేకపోవడం ఇలా ఎన్నో అవకతవకలు కౌన్సిల్ సాక్షిగా పలు సందర్భాల్లో నిరూపించడం కూడా జరిగిందన్నారు. ఇకనైనా ఆయన పద్ధతి మార్చుకొని ప్రజల ఆమోదం కౌన్సిల్ సభ్యులు ఆమోదం తప్పనిసరిగా తీసుకొని జగ్గయ్యపేట పురపాలక సంఘం పాత భవనానికి బదులుగా కొత్త భవనం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చట్ట ప్రకారంగా అనుమతులు ఆన్లైన్ టెండర్ ద్వారా లీజ్ దారుడు వస్తే వారికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ఈలోగా ఎటువంటి చర్యలు మీరు చేపట్టిన న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసి వస్తుందని హెచ్చరిస్తూ మున్సిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి సోమవారం పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# చిక్కవరం గ్రామంలో ఘనంగా మరియ తల్లి జన్మదిన వేడుకలు

**గన్నవరం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలోని తిరుకుటుంబ దేవాలయంలో మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆగస్టు 30న కొండపావులూరు విచారణ కర్త ఫాదర్ తోకల సురేష్ మరియ తల్లి జెండాను ఆవిష్కరించి, తొమ్మిది రోజుల పాటు నవదిన ప్రార్థనలు, దివ్యబలి పూజలు జరిపారు. సెప్టెంబర్ 8న మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు సంఘ పెద్దలు, మరియదళ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచారణకర్త ఫాదర్ కూర పాటి బాలయేసు పాల్గొని, బాలయేసు ఫాదర్, రత్న కిషోర్ ఫాదర్, సురేష్ ఫాదర్‌లతో కలిసి దివ్యబలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా బాలయేసు ఫాదర్ మరియమ్మ తల్లి పడిన కష్టాలు, వేదనలను విశ్వాసులకు వివరించారు. దివ్యబలి అనంతరం దేవాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్స్‌ను సంఘ పెద్దలు, దళ సభ్యులు, డాన్ బాస్కో యూత్ సన్మానించారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలతో అలరించగా, ఆటల



పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తదుపరి చిక్కవరం వీధులలో టపాసులు కాల్చుతూ అంగరంగ వైభవంగా మరియమ్మ తల్లి తేరు ప్రదక్షిణ జరిగింది. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, డాన్ బాస్కో యూత్, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి



**గన్నవరం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో జ్వరాల రోగులను గుర్తించి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని జిల్లా మలేరియా అధికారి బి.రామారావు ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన తనిఖీ చేశారు. ఓపి విభాగంలో ఉన్న రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారికి అందుతున్న వైద్యమూ, ఆరోగ్య పరిస్థితిని గమనించారు. విష జ్వరాలు రావడంతో వార్డుల్లో పెట్టి తగిన చికిత్సలు చేస్తున్నామని డాక్టర్ సల్మా ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని, ఇంజక్షన్లు చేసే విభాగాన్ని, మందుల విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం గన్నవరం, పెదవుటపల్లి, ఆత్కూరు ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బందితో గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు. డ్రైనేజీ, దోమల సమస్యనూ అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాధ పిహెచ్ సి పరిధిలో సాధారణ జ్వరాలతో తీవ్రంగా బాధపడుతున్న వారిని గుర్తించామని, ఆత్కూరు పిహెచ్ సి పరిధిలోనూ, పెద్ద అవుటపల్లి పీహెచ్ సి పరిధిలోనూ సాధారణ ద్వారా రోగులను గుర్తించి వారికి వైద్య సేవలు అందిస్తున్నట్లు సంబంధిత డాక్టర్లు రామారావు దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయం చేసుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య నియంత్రణ, దోమల నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్, పైపుల్లో లీకులు ఉంటే పరిశీలించి అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఇప్పటివరకు గన్నవరం, ఉంగుటూరు పరిధిలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదన్నారు.



## వైసీపీ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి నాగులు మీరాకు అభినందనలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ సిపి ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పఠాన్ నాగులు మీరాకు పార్టీ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. పార్టీ ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసారు నాగులు మీరా. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మస్తాన్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, వైసీపీలో మైనార్టీలకు ప్రాముఖ్యం ఉంటుందని అన్నారు. ఇదే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## బొట్టు పెట్టే ఆచారాన్ని గుత్తేదారులకు ఇవ్వటము అమానుషమని ప్రశ్నించిన బిజెపి పార్టీ నాయకులు..



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 8,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల అమ్మవారి ఆలయంలో తిలక ధారణ బొట్టు పెట్టే ఆచారాన్ని గుత్తేదారులకు ఇవ్వటానికి టెండర్ వేయటానికి సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి పెనుగంచిప్రోలు బిజెపి నాయకులు స్పందించి ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ కిషోర్ కుమార్‌ని అడుగగా వారు దానిని క్యాన్సిల్ చేసాము. ఇప్పుడు అలాంటిదేమీ లేదు అని వివరణ ఇవ్వటం జరిగింది. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా తిలక ధారణ అందరికీ జరగాలి. గుడి ఆవరణలో ఉన్న ప్రతి ఒక్క భక్తుడికి తిలక ధారణ జరిగేలా ఆలయ అధికారులు చర్య తీసుకోగలరు. వెంటనే స్పందించిన ఆలయ ఈవో కి ఆలయ అధికారులకు, మీడియా మిత్రులకు,ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్, కార్యదర్శి కల్లూరి శ్రీవాణి, కీసర రాంబాబు,మన్నే శ్రీనివాస రా వు, మండల అధ్యక్షులు నరసింహస్వామి, గొపాలరావు, అప్పారావు, కర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐలూరు శ్రీ రఘునాయక స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రఘునాయక స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా బర్మా సుబ్బారావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ గా బర్మా సుబ్బారావు, పాలకవర్గ సభ్యులుగా నారాయణం వెంకట తిరుమల బట్టర్, పండలనేని అనూష, కట్టా వెంకటరమణ, మాగంటి నాగలక్ష్మి, నిమ్మగడ్డ ఉషారాణి, రామిశెట్టి రాధిక, లోయ భాగ్యలక్ష్మి, ఇంటూరి సతీష్ లతో తాడిశెట్టి నరేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్, తోట్లవల్లూరు జనసేన పార్టీ అధ్యక్షులు శనివారపు కృష్ణ సుమన్, ప్రధాన కార్యదర్శి బర్మా అశోక్, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధర్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, మేరుగు సురేష్, చోరగుడి పీఏసీఎస్ చైర్మన్ తోట వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బర్మా బాబీ, లోయ గోపీ రాజు, వెంకటేశ్వరావు, పిప్పళ్ళ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య నుండి దసరా సెలవులు ఇవ్వాలి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** దసరా సెలవులు మహాలయ అమావాస్య నుండి ఇవ్వాలని డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి నాగరాజు విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యాశాఖ వారు దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు మొదటి రోజు నుండే దసరా సెలవులు ఆనవాయితీగా ప్రకటించేవారు కానీ ఈ విద్యా సంవత్సరం 24వ తేదీ నుండి ప్రకటించారు దీనివలన దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల ప్రారంభంలో పాల్గొనటానికి అవకాశం లేకుండా పోయింది కనుక మొదటి రోజు నుండే దసరా పండుగ చేసుకోవటానికి అనుగుణంగా సెలవలను ఈనెల 22వ తేదీ నుండి ఇవ్వాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## మోపర్రులో బాబు షూరిటి మోసం గ్యారంటీ నిర్వహణ

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోపర్రు గ్రామం లో పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి అనేక రకమైన హామీలు ఇచ్చి తీరా గద్దెనెక్కాక ప్రజలను మోసం, దగా చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం ద్వారా నాయకులు, కార్యకర్తలు క్యూ ఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకొని ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్లి చంద్రబాబు చేసిన మోసం ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డ నిధి ఇస్తామని, 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని, నిరుద్యోగ భృతి అంటూ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని తీరా అధికారం చేపట్టాక ఖజానా ఖాళీ అంటూ హామీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మోపర్రు గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా జాపల్లి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శులుగా నాగినేని కుమార్, నాగినేని రవి, వట్టెం నాగేశ్వరరావు, కాసారపు పుల్లారావు, కార్యదర్శులుగా కాసారపు పుల్లారావు, మెరుగుమాల రవి, జలై మురళి, గుడ్డేటి నాగేశ్వరరావు లను నియమించినట్లు కైలా అనిల్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ దినోత్సవం

**పామర్రు మేజర్ న్యూస్:** శారీరక, మానసిక వ్యక్తులలో స్థైర్యాన్ని నెలకొల్పటానికి సేవాసంస్థలు ముందుకు రావటం అభినందనీయమని ప్రముఖ ఫిజోదెరపి వైద్యులు డా.కె.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. పామర్రు లోని మండల పరిషత్ దివ్యాంగుల భవిత పాఠశాలలో పామర్రు మానవత సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియో థెరఫి దినోత్సవంను సోమవారం నిర్వహించారు. మానవత అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ కోడలు ఎన్. అమూల్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఆట వస్తువులు, పుస్తకాలు, మిఠాయిలు పంపిణి చేశారు. అమూల్య కేక్ కట్ చేసి నిజమైన కల్లా కపటం లేని జీవితం బాల్య దశ అని, ఈ దశ లో విద్యార్థుల ను మంచి మార్గంలో నడిపించే దిశ గా సేవాసంస్థలు కృషి చేయటం అభినందనీయమని, మానవత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మానవత ప్రతినిధులు పి.ఎం.ఎస్. ప్రసాద్, పసుపులేటి నర్సింహా రావు, మోహన్ కృష్ణ, భవిత పాఠశాల కో. ఆర్డినేటర్ కొప్పుల మరియన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతూ 8 ఏళ్ళ చిన్నారి మృతి

**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదమద్దాలిలో జ్వరంతో బాధపడుతూ 8 సంవత్సరాల విద్యార్థిని గుమ్మడి లావణ్య మరణించింది. పామర్రు లోని ఏఎన్ఎం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లావణ్య ఈనెల 5వ తేదీన జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపి వద్దకు తీసుకు వెళ్లారు. అనంతరం 6వ తేదీ ఉదయం మెరుగైన వైద్యం కోసం పామర్రులోని ఓ ప్రైవేటు ఆసుపత్రలో చేర్చారు. ఏడవ తేదీ ఉదయం సీరియస్ గా ఉందని ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు తెలుపగా అక్కడినుండి అదే రోజు గుడివాడ తీసుకెళ్లగా అక్కడి వైద్యులు విజయవాడ తీసుకెళ్లమని సూచించారు. దీంతో తల్లిదండ్రులు వెంటనే విజయవాడ తీసుకువెళ్ళి అంకుర హాస్పిటల్లో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందింది. కార్డియాక్ అరెస్టు కారణంగా మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు బంధువులు శోకసముద్రంలో మునిగారు. ఈ నేపథ్యంలో గ్రామంలో అనేకమంది జ్వరాలతో బాధపడుతున్నారని, దోమకాటు ఎక్కువగా ఉందని అధికారులు వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతుకు అవసరమైన మేరకు యూరియా అందించాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతులు అవసరమైన మేరకు యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ డి. వనజాక్షికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన మేర యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ఎకరానికి ఒక యూరియా కట్ట అవసరమైన నేపథ్యంలో తగిన మేరా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూరియా కొరత లేదని అధికారులు నాయకులు ప్రకటనలు చేస్తున్నారు గాని, రైతుకు సరిపడా యూరియ అందించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అన్ని పిఎసిఎస్ ల ద్వారా రైతుకు అవసరమైన మేర యూరియాను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి, గుత్తికొండ రామారావు, రైతు సంఘం అధ్యక్షులు వేమూరి రత్నగిరి రావు, రైతు నాయకులు మల్లు పెద్ది బోసు, మాలెంపాటి కోటేశ్వరరావు, దాసరి గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు నక్కా శ్రీనివాసరావు, కొడాలి నాగమల్లి, టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల చెరలో కనకదుర్గ దేవి అమ్మవారి దత్తత దేవాలయం



**నాగాయలంక సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామములో పవిత్ర కృష్ణా నది తీరంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానమును చిట్టా వారి వంశస్థులు చిట్టా సత్యం, గ్రామస్తులు తీరప్రాంత ప్రజలు, అమ్మవారి భక్తులు సహాయ సహ కారములతో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నిర్మించి తిరి.వయసు ప్రభావము చేత చిట్టా సత్యంకి ఆరోగ్యం సరిగా లేకపోవుట చేత, విజయవాడలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం,అధికారులను సమర్పించి అమ్మవారికి ధూపదీప నైవేద్యములు నియ మిత్తము,అమ్మవారి దేవస్థానం ధర్మకర్త అయిన చిట్టా సత్యం అమ్మవారి దేవ స్థానమును,బెజవాడ కొండ పైన వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు,దత్తత దేవాలయము గా,శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం యొక్క గుడిని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించి తిరి.అప్పటినుండి కార్యక్రమాలు అమ్మవారి పూజలు జరుగుతున్నవి. కానీ కొంతమంది వ్యక్తులు శ్రీరామ పాధ క్షేత్రముగా నామకరణం చేసుకుని కమిటీ గా ఏర్పడి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కనకదుర్గ అమ్మవారి దేవాలయమునకు కమిటీ అని చెప్పుకొనుచు, చెప్పుకోదగ్గ కార్యక్రమాలు ఏమియు చేయకుండా, నూతనంగా కృష్ణమ్మ చెంతన ఉన్న రామ లింగేశ్వర స్వామి,శివలింగమునకు,అభిషేక కార్యక్రమాలు జరి పించు చున్నారు.ప్రక్కనే వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పున:నిర్మాణము నకు,ఆటంకాలు కలిగించు చూ, శ్రీ శ్రీ బెజవాడ కనకదుర్గ అమ్మవారి దత్తత దేవాలయమైన నాగాయలంక లో వెంచేసి ఉన్న, శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, నకు కమిటీ మని చెప్పుకొనుచు, భక్తులకు,భక్తుల,మనోభావాలకు,ఆటంకాలు కలిగించు చున్నారు.రానున్న దసరా ఉత్సవాలలో శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పూజా కార్యక్రమాలు భక్తి పూర్వకంగా అందరూ కలిసి నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

## మిఠాయి దుకాణంలో అగ్నిప్రమాదం

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు నాలుగు రోడ్ల కూడలిలో తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో మిఠాయి దుకాణం అగ్నికి ఆహుతి అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ కు చెందిన మిఠాయి దుకాణం అగ్ని ప్రమాదానికి గురైంది. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు 15 లక్షల విలువైన ఫర్నిచర్, సామాగ్రి అగ్నికి ఆహుతైంది. దాదాపు 75 సంవత్సరాలుగా నరేష్ కుటుంబ సభ్యులు ఈ మిఠాయి దుకాణాన్ని నడుపుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో ప్రమాదం జరగడంతో పరిసర దుకాణదారులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే పామర్రు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన తరలివచ్చి మంటలను అదుపులోనికి తీసుకువచ్చారు.

## అగ్ని బాధిత కుటుంబానికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయూత

**పెడన, మేజర్ న్యూస్:** బ్రహ్మపురం లో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మచిలీపట్నం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ తెలిపారు. కెమెరాకు లంకిశెట్టి బెంజ్ సర్కిల్ ఆధ్వర్యంలో కన్వీనర్ బాలాజీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది బాలాజీ మాట్లాడుతూ పట్టణ పట్టణానికి చెందిన 22వ వార్డు బ్రహ్మపురం లో నివాసముంటున్న చెందిన తాడిశెట్టి సత్యనారాయణ 55 సం, వయస్సు గల అతనికి చెందిన నివాసగృహం, బడ్డికొట్టు గ్యాస్ బండ లీకేజీ తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యి సుమారు మూడులక్షల పైగ ఆస్తినష్టం జరగడం వల్ల ఆర్థిక సహాయం అందించమన్నారు. బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యవసర వస్తువులు, బియ్యం, బట్టలు, 3 వేలు రూపాయలు నగదును అందించామని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. ఆగ్ని బాధితులకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని కూడా జిల్లా కలెక్టర్ ని బాలాజీ కోరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజిబాబు, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తిరువూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ ఆదేశాల మేరకు ఏ కొండూరు మండలం, పోలిశెట్టిపాడు గ్రామవైసీపీ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా నాగుల రాధాకృష్ణమూర్తి, రైతు విభాగ అధ్యక్షులుగా అత్తనూరు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులుగా పడిశాల లాజరు, బిసి సెల్ విభాగ అధ్యక్షులుగా బుల్లి కొండ చెన్నారావు, యువజన విభాగ అధ్యక్షులుగా యాదాల ప్రేమ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వైసీపీ జిల్లా నాయకులు తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి వివిధ విభాగాల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ పార్టీ నుండి బొందల లెనిన్ కుమార్‌ను వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాసం రామకృష్ణ, నాగేశ్వరరావు, కొమ్ము సంజీవరావు, బండి శ్రీనివాసరావు, తుమ్మూరు జగన్మోహన్ రెడ్డి, అత్తనూరు రామ్మోహన్ రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి సానుభూతిపరుడు మోహన్‌కు రమేష్ బాబు నివాళి



**చల్లపల్లిమేజర్ న్యూస్:** చల్లపల్లి ఎస్టీ కాలనీకి చెందిన వైసిపి సానుభూతి పరుడు, రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి ఉప్పాల మురళీమోహన్ (70) ఎలియాస్ మోహన్ సోమవారం ఉదయం గుండెపోటు కారణంగా హఠాన్మరణం పొందారు. విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వెంటనే వచ్చి మోహన్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోహన్ కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారులు కృష్ణకాంత్, ఉమాలను సింహాద్రి రమేష్బాబు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రోజులాగే సోమవారం కూడా ఉదయమే వాకింగ్ కు వెళ్ళి వచ్చి టిఫిన్ చేసి పడుకున్నారని అలాగే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని కుమారులు రమేష్ బాబుకు వివరించారు. అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే మోహన్ హఠాన్ మరణం పొందటం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని రమేష్ బాబు కోరారు. రమేష్ బాబు వెంట వైసిపి నాయకులు మత్తి రాంబాబు, అబ్దుల్ అర్షద్, యడ్ల జగదీష్, బాలు, గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సంతాపం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి గ్రామ ప్రముఖులు, స్థానిక గణేష్ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు వక్కలగడ్డ రాధాకృష్ణ (62) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. రాధాకృష్ణ సుదీర్ఘ కాలం నుంచి గ్రామంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకునిగా ఈ ప్రాంత ప్రజలకు చిరపరిచితులు. రాధాకృష్ణ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ సచివాలయం-1 భవనం పక్కన గణేష్ ప్రెస్ వద్ద రాధాకృష్ణ భౌతికకాయాన్ని ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ప్రముఖులు కస్తూరి ప్రసాద్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మీర్ రిజ్వాన్ గోరిపర్తి శేషగిరిరావు సందర్శించి నివాళులు అర్పించారు.

## బి.బి.గూడెంలో రైతులతో కలెక్టర్ ముఖాముఖి

**గన్నవరం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులకు కావలసినంత యూరియా సరఫరా చేస్తామని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ గన్నవరం మండలం బాహుబలేంద్రుని(బి.బి.) గూడెం లోని విశాల వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఎకరాకు ఎంత యూరియా అవసరముంటుంది ఎంత వినియోగిస్తున్నారు అని రైతులతో జిల్లా కలెక్టర్ విచారించగా బోయపాటి మురళీకృష్ణ తదితర రైతులు మాట్లాడుతూ ఎకరాకు 3 బస్తాల యూరియా అవసరం ఉందని, ఇప్పటికీ ఒక లోడు వచ్చిందని, ఇంకా అవసరం ఉందని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రైతులకు కావాల్సినంత యూరియా సరఫరా చేస్తామని మరిన్ని లోడుల యూరియా జిల్లాకు రానుందని, ఎవరు కంగారు పడొద్దు అని ధైర్యంగా ఉండాలని రైతులను కోరారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గన్నవరం తహసిల్దారు శివయ్య, సొసైటీ కార్యదర్శి ఎన్ వి విజయలక్ష్మి, వీ ఏ ఏ యశ్వంత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# తప్పు ఇంచార్జ్ తాసిల్దార్ చేస్తే సస్పెన్షన్ వేటు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ కా..?

**కలెక్టర్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**విచారణ ఏకపక్షంగా ఉన్నట్లుగా ఆరోపణలు**

**వత్సవాయి సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** వత్సవాయి రెవిన్యూ కార్యాలయంలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ అనంతరం తాసిల్దార్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా రెవిన్యూ రికార్డుల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసిన గతంలో ఇన్చార్ సబ్ రిజిస్టర్ గా పనిచేసిన వి రామకృష్ణ పై వేటువేయటంపై కలెక్టర్ తీరు పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వారు రెవిన్యూ రికార్డుల ఆధారంగానే రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని కానీ ఉన్నతాధికారులు రెవిన్యూ రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారిపై సస్పెన్షన్ వేటువేయటం సమంజసం కాదు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని భీమవరం గ్రామ రెవెన్యూ పరిధిలో ఆర్ఎస్ నెంబర్ 310/1లో 1.54 ఎకరాల భూమిని దస్తావేజు సంఖ్య 1255/ 1997 ద్వారా బొగ్గవరపు నరసింహ కుమార్, మరో ఐదుగురు వ్యక్తులు కలసి విజేత ఇండస్ట్రీస్ అనే పరం పేరున విక్రయ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కానీ వారిలో మేనేజింగ్ పార్ట్నర్ గా ఉన్న గోనుగుంట్ల లక్ష్మణ కుమార్ మరణించిన తర్వాత ఆమె సోదరి పులిపాటి లక్ష్మీ సుకన్య పేరున రెవెన్యూ రికార్డులను అప్పటి తాసిల్దార్ ప్రభు కుమార్ మార్చడం జరిగిందని ఆ రికార్డుల ఆధారంగా రెవెన్యూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలుస్తుంది. రెవెన్యూ రికార్డుల తారుమారు పై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మిగిలిన పార్ట్నర్స్ ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన జిల్లా యంత్రాంగం విచారణ అనంతరం గతంలో పనిచేసిన ఇంచార్జి తాసిల్దార్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా పనిచేసిన వి రామకృష్ణ పై వేటు వేయడం వెనక అంతర్యం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవిన్యూ రికార్డులను తారుమారు చేయడంలో భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాక వత్సవాయి మండల పోలంపల్లి రెవెన్యూ పరిధిలో కూడా రికార్డులను తారుమారు చేసి భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లుగా సమాచారం. ఈ విధంగా గతంలో పనిచేసిన ఇన్చార్జి తాసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# బస్ పాస్‌లకు ఆర్టీసీలో ప్రయాణం లేనట్లేనా?

**బస్సులు ఆపకపోవటంతో నిత్యం విద్యార్థుల అవస్థలు**

గుడ్లవల్లేరు సెప్టెంబరు 08 మేజర్ న్యూస్: ఉచిత బస్సు పుణ్యమా అంటూ ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు అగచాట్లు తప్పటం లేదు. బస్‌పాస్‌లు కొనుగోలు చేసిన విద్యార్థులకు అయితే ఆర్టీసీ బస్సులు ఆపకుండా సినిమా చూపెడుతున్నారు. గుడ్లవల్లేరు విద్యా సంస్థలకు నిలయం. ఈ కాలేజీల విద్యార్థులు వేలాది మంది జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్నారు. గుడివాడ, మచిలీపట్నం, విజయవాడ, హనుమాన్ జంక్షన్, పెడన, ముదినేపల్లి, కైకలూరు తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులకు వస్తుంటారు. ఉదయం గడిచిందిలే అనుకుంటే సాయంత్రం కాలేజీల నుంచి వెళ్లేటపుడు ఈ విద్యార్థులకు నరకప్రాయమే. అప్పటి వరకు చదివి అలసి సొలసిపోయి ఇంటి ముఖం పట్టే సమయంలో విద్యార్థులను ఆర్టీసీ బస్సులు డ్రైవర్లు వేధిస్తున్నారు. బస్సులు ఆపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 20నిమిషాలకు ఒక బస్సు వచ్చినా బస్ పాస్‌లు ఉండే విద్యార్థులను చూసి ఆపకుండా వెళ్లిపోతున్నారు. దీనితో రాత్రి అయినా గంటల తరబడి నిలువు కాళ్ల మీద విద్యార్థులు పడిగాపులు పడుతున్నారు. ఉదయాన్నే మళ్లీ కాలేజీకి రావాలంటే త్వరగా ఇంటికి వెళ్లాల్సిందే. కాని బస్సులు ఆపక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఏదో ఒక బస్సును మనసున్న డ్రైవర్ ఆపినా ఎక్కువ



మంది విద్యార్థులు ఉండటంతో బస్సులో అంతమంది పట్టడం లేదు. మళ్లీ కొంతమంది అదే బస్టాప్‌లో ఆగిపోవటంతో నిరాశే ఎదురవుతుంది. కాలేజీ రోడ్డు వద్ద బస్సులు ఆపరని అంబేడ్కర్ సెంటర్‌లోని బస్టాప్‌కు వచ్చినా విద్యార్థుల బ్యాగ్‌లను గుర్తు పట్టిన డ్రైవర్లు బస్సులు ఆపటం లేదు. కాలేజీ నుంచి కిలోమీటర్ల కొద్దీ నడిచి వచ్చినా ఫలితం దక్కటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సార్లు ప్రత్యేక ఆర్టీసీ టీములు దగ్గర ఉండి బస్సులను నిలిపి పాస్‌లు ఉన్న విద్యార్థులను ఎక్కించినా ఫలితం దక్కటం లేదు. ఇప్పటికైనా ఆర్టీసీ వారు పాస్‌లు ఉన్న విద్యార్థులను ఎక్కించుకుంటే త్వరితగతిన ఇళ్లకు చేరతారని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జగ్గయ్యపేట మండల మహిళ సమైక్య అధ్యక్షురాలుగా నాయని రజిని




**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చిల్లకల్లు గ్రామంలో ఉన్న మండల మహిళా సమైక్య భవనంలో బిసి సామాజిక వర్గానికి చెందిన నాయని రజిని జగ్గయ్యపేట మండల సమైక్య అధ్యక్షురాలుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ ముందుగా శాలువాతో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాయని రజిని సన్మానించిన అనంతరం ఏపీఎం,సీసీలు, బుక్ కీపర్లు అందరూ ఆమెకు సహకరించి మంచిగా పాలన సాగేవిధంగా అందరూ కలిసి ఉండాలని ఆమె సూచించారు. రజిని కి తెలియని విషయాలు కూడా తెలిసేది విధంగా మీరందరూ చెప్పి మీ సహకారంతో మీ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని నేను ఆశిస్తున్నాను అని



అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాయని రజినీకి శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలో ఉన్న గ్రామాలన్నింటికి సమన్యాయం చేసుకుంటూ శ్రీనిధి, ఉన్నతి లోన్లు ప్రభుత్వానికి సంబంధించిన లోన్లు విషయంలోనూ నాయకుల సహకారం తీసుకుంటూ డ్వాక్రా మహిళలకు అభివృద్ధికి మీరు వారధిగా ఉంటూ మహిళల అభివృద్దే మన ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తూ మన ప్రభుత్వానికి మన కూటమి నాయకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఏ విషయంలోనైనా ఏపీఎం, సీసీలు, బుక్ కీపర్లతో మీరు మమేకమై మీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ జిల్లాలోని ప్రధమ స్థానం వచ్చే విధంగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం మండల సమైక్య అధ్యక్షురాలు నాయని రజిని మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి కూటమి మంత్రులకు,సంబంధిత మంత్రికి,మన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కి,కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ కి,శ్రీరాం చినబాబు కి మండల కూటమి నాయకులకు నా కృతజ్ఞతలు అని అన్నారు. 2014 నుండి పార్టీలో చురుగ్గా పనిచేసినందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు మండల మహిళా సమాక్య అధ్యక్షురాలు పదవిని ఇచ్చిన మా నాయకులకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినా నాయకులకు ఈ పదవికే వన్నెతెస్తానని ఆమె హామీ ఇచ్చారు. పదవి అలంకార ప్రాయం కాదు పదవి బాధ్యత అని నిరూపిస్తామని అన్నారు. నాపై పెట్టుకున్న ఆశల్ని వమ్ము చేయనని చెప్పి సభాముఖంగా తెలుపుతున్నాను అన్నారు. అధికారులందరూ నాకు సహకరించి నా ఉన్నతికి తోడ్పడాలని వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. తెలియని విషయాలు అన్నీ తెలుసుకొని పదవిని బాధ్యతగా స్వీకరిస్తానన్నారు. అందుకు మీరు అందరు సహకరించాలని మీకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో రావూరి విశ్వనాథం,రావూరి శ్రీనివాసరావు, తాళ్ళూరి, కారుపాటి డేవిడ్, వెంకటేశ్వర్లు,డోగిపర్తి నాగభూషణం, మన్నెబోయిన జ్వాలా,పసుమర్తి నాగ మహేశ్వరావు, మేడి భిక్షం, కారుపాటి వీరాస్వామి, ఏపీఎం సీసీలు బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.జగన్ స్ఫూర్తితో సేవాబాటలో డాక్టర్ తీట్ల



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 8 మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో సామాజిక సేవలను చేయనున్నామని తీట్ల లలితమ్మ ఫౌండేషన్ అధినేత, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తీట్ల వీరయ్య అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డిని కలిసి డాక్టర్ వీరయ్యతో పాటు తీట్ల రాజా సందీప్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. సమాజంలో పేద, అణగారిన, వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత వై.ఎస్.జగన్‌కే దక్కుతుందని వీరయ్య కొనియాడారు.

## పేద విద్యార్థులకు నోట్సులు, పెన్స్ పంపిణీ చేసిన బొప్పన



**గుడ్లవల్లేరుదమేజర్ న్యూస్:** మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు పీఏసీఎస్ అధ్యక్షుడు బొప్పన శివప్రసాద్ సోమవారం నోట్సులు, పెన్ ఫ్యాకెట్స్ అందజేశారు. విద్యార్థులకు సుమారు రూ. 8వేలతో ఈ పుస్తకకాలు, పెన్ ఫ్యాకెట్స్ శివప్రసాద్ అందజేశారని హెచ్ఎమ్ కె.మహాలక్ష్మి తెలిపారు. అలాగే నిత్యం విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించుట నిమిత్తం సంవత్సరం మొత్తమునకు సుమారు రూ. 8వేల విరాళాన్ని సేవా దకృథంతో శివప్రసాద్ ప్రకటించారన్నారు. ఆయనకు పాఠశాల హెచ్ఎమ్ మహాలక్ష్మితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్రదానాలు జరిగాయి. చల్లపల్లికి చెందిన ప్రముకులు వక్కలగడ్డ రాధాకృష్ణ, ఉప్పల మురళీమోహన్ లు సోమవారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న వాసవీక్లబ్ ప్రతినిధులు అన్నవరపు లక్ష్మి, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావులు మృతుల కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు పెద్దమనసుతో అంగీకరించారు. ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ మహేష్ చల్లపల్లి వచ్చి మృతిచెందిన ఇరువురి నేత్రాల నుంచీ కార్నియాలు సేకరించారు. వాసవీక్లబ్ ప్రతినిధులు తమ్మన సతీష్కుమార్, మాజేటి పాండురంగారావులు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజుల పాటి కళ్యాణి, శివప్రసాద్, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## పైపులైన్ల మరమ్మత్తులతో తాగునీటి ఇబ్బందులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు రక్షిత మంచినీటి పథకం నుంచి గ్రామానికి సరఫరా అయ్యే మంచినీటి పైపులైన్ల మరమ్మత్తులతో నీటిసరఫరాకు ఆదివారం, సోమవారం అంతరాయం ఏర్పడింది. మంచినీటి పథకం వద్ద పాత నీటి పైపులైన్ల స్థానే కొత్తగా పైపులైన్లను ఏర్పాటు చేసే విషయమై సోమవారం కూడా పనులు కొనసాగాయి. తీరా పనులు పూర్తి కాక, మంచినీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుండడంతో సోమవారం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసారు. మంగళవారం కూడా ఈ పనులను నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలపడంతో మంచినీటి ఇబ్బందులు మరొక రోజు తప్పవా? అంటూ గ్రామస్తులు వాపోతూ పైపులైన్ల పనులు త్వరితంగా పూర్తి చేయాలని కోరుతున్నారు.


# తిలక దారన (బొట్టు పెట్టడం) టెండర్ వాయిదా..

## అధికారుల దుందుడుకు చర్యకు బ్రేకులు వేసిన ఎమ్మెల్యే, చైర్మన్, హిందూ ధార్మిక సంఘాలు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 7,మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు రాజగోపురం వద్ద,పార్కింగ్,వాహన పూజ,కేశఖండనశాల వద్ద బొట్టు పెట్టే హక్కునకు ఆలయ అధికారులు టెండర్లు పిలవడం సరైన చర్య కాదు. బొట్టు పెట్టేందుకు కూడా కాంట్రాక్ట్ ఇవ్వటం దారుణం. రాష్ట్రంలో పేరన్నక్క గన్న దేవాలయాల్లో 8వ స్థానంలో ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం. ఆదివారం సూర్య దినపత్రిక అందించిన వార్తకు శాసనసభ్యులు, చైర్మన్ వివిధ ధార్మిక సంఘాల ప్రతినిధులు ఆ విధానాన్ని రద్దు చేయాలని పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా వివిధ ప్రతినిధులు ఈవోను వివరణ అడగడం ద్వారా ఎట్టి కే లకు సోమవారం తిలక ధారణ చేసే టెండర్ విధానాన్ని రద్దు చేస్తున్నామని వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేయడం ఆనందదాయకం. ఆలయం వద్ద ప్రతిదీ వ్యాపార ధోరణిలో చూడటం భక్తుల మనోభావాలను దెబ్బతీయటమే అన్నారు. ఇప్పటికే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద వాహన టోలు గేటు దగ్గర నుంచి,పాలు పొంగళ్ళు,వాహన పూజలు, కొబ్బరికాయలు,చిన్న తీర్థం, పెద్ద తీర్థం, సెల్ఫోను, చెప్పుల స్టాండు, కొబ్బరికాయలు కొట్టే వద్ద ప్రతిదీ వ్యాపార రంగంగా మార్చిన ఆలయ అధికారులు. గతంలో కొందరు గందరగోళం సృష్టించిన అధికారులు ట్రాన్స్ఫర్ కాగా గతంలో పనిచేసిన ఏ ఈ ఓ సూపర్డెంట్ మరలా ఈ దేవాలయానికి రావటం పాలకమండలని సంప్రదించకుండానే వారే టెండర్లు వివిధ నిర్ణయాలు తీసుకోవటంపై ఆలయ పాలకమండలి స్థానిక శాసన సభ్యులు అమ్మవారి భక్తులు ప్రజలుపలు విమర్శలు చేస్తున్నారు. వీరి చర్యలు ఎలాగైనా కొనసాగితే అనేక అనర్థాలు చూడవలసి వస్తుందని భక్తుల గుసగుసలు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అమరావతి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానం గా, రైతులకు యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, వైద్యం తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. ముఖ్యమంత్రితో పాటు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, నిన్న ఆదివారం కృష్ణా జిల్లాలో పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో సందర్శించిన నేపథ్యంలో యూరియా సరఫరా స్థితిగతులపై ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా వివరించారు. రైతుల సమస్యలపై వారితో ముఖాముఖి మాట్లాడామని, రైతులకు అవసరమైన యూరియాను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసే విధంగా జిల్లా అధికారులకు సూచనలు చేశామ న్నారు. పొలంలో కలుపు నివారణ మందును ఇసుకతో కలిపి చల్లకుండా యూరియాను వినియోగించటం, అది సాధారణ మూడు కోటాలలో వినియోగించే యూరియాకు ఇది అదనంగా చేరుతుందని, అదేవిధంగా ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రికి వివరిం చారు. వీడియోకాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి ఎన్ పద్మావతి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళి కిషోర్ కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

## దళితుల గౌరవంపై దాడి సహించేది లేదు

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అమల దాసు**



**గన్నవరం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** గణేష్ నిమగ్నంలో కైకలూరులో మాలలపై జరిగిన దారుణ దాడిని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అమల దాసు తీవ్రంగా ఖండించారు. దళితుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించే ఏ శక్తినీ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్గా పరిగ ణించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, లేదంటే మాల మహానాడు ఆందోళనలకు దిగుతుందని హెచ్చరించారు. దళితులపై దాడి అంటే సమాజంపై దాడి చేసినట్లేనని, ఎక్కడైనా దళితులపై దాడులు జరగకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని అమల దాసు స్పష్టం చేశారు.

## సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను

# విజయవంతం చేద్దాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చంద్రబాబు సమర్థత వల్లనే పథకాలు అమలవుతున్నాయి. కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారానే సమాధానం చెబుదామని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు పిలుపునిచ్చారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి అయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళ్లిందని. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఓవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎవరు ఊహించని విధంగా 15 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన పథకాలు అమలు చేసి మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎక్కడ గుంతల రోడ్లు లేకుండా చేశారన్నారు. కానీ ఇలాంటి మంచిని కూడా వైసిపి నాయకులు చెడుగా ప్రచారం చేస్తున్నారన్నారు. సూపర్ హిట్ సభను విజయవంతం చేయడం ద్వారా ఒక మెసేజ్ ఇచ్చినట్టు అవుతుందన్నారు. మనం చేసిన మంచి గురించి ప్రజలకు చెప్పే అవకాశం ఇప్పుడు మనకు లభించిందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అందరూ సంతోషంగా ఉన్నారని ఈ నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేందుకు కూడా ప్రజలు ముందుకొస్తున్నారన్నారు.

కార్యకర్తలు, నాయకులు వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఏ విధంగా అధ్వానంగా మారిందో అందరికీ తెలుసునన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని అయన అన్నారు.

## రవీంద్ర భారతి గ్రీన్ స్కూల్కు బెస్ట్ స్కూల్ ఆఫ్ హోలిస్టిక్ ఎడ్యుకేషన్ అవార్డు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇండియన్ స్కూల్ అవార్డ్స్లో ప్రతిష్టాత్మకమైన 'బెస్ట్ స్కూల్ ఆఫ్ హోలిస్టిక్ ఎడ్యుకేషన్' అవార్డు రవీంద్ర భారతి గ్రీన్ స్కూల్ సాధించినందుకు గర్వంగా ప్రకటిస్తుంది. ఈ గౌరవప్రదమైన గుర్తింపు ద్వారా స్కూల్కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ లో స్థానం లభించింది. ఈ అవార్డు ప్రధానోత్సవం సెప్టెంబర్ 8న హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అపర్ణ, సీఈఓ గౌతమి స్కూల్ తరఫున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ స్కూల్ బృందం అంతా మన ఛైర్మన్ వీరమాచనేని వంశీ కృష్ణ, డైరెక్టర్ శాంతిని హృదయపూర్వకంగా అభినందిస్తోంది. వారి దూరదృష్టి, నాయకత్వం స్కూల్ను విద్యా ఉత్తమ సాధన దిశగా నడిపించింది, ఇతర విద్యాసంస్థలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు.

## జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ




**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది కోట దేవదాసు పై పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ... జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామినేని రాము, దాసరి నాగేశ్వరావు,గొనెల వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాస గౌడ్,ఎం.ఆంజనేయులు, కె. శ్రీనివాసరావు,రావూరి ప్రసాద్, దేశింగ్ రాజు, గంటా కృష్ణంరాజు, జగ్గజీవన్ రామ్,గురువులు రాజు, ప్రతాప్ రెడ్డి,ఎం.నరేష్, అంకమ రాజు, కిషోర్, పల్లపు రవి, భిక్షమయ్య, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం శంకుస్థాపన



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామచంద్రాపురంలో నూతనంగా మంజూరైన మినీ గోకులం కు సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో మినీ గోకులం ఒకటని ఇది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ గోకులం షెడ్ నిర్మించడానికి రెండు లక్షల30 వేలు మంజూరయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒంటేరు రామారావు తెదేపా సీనియర్ నాయకులు సూరెడ్డి పిచ్చేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999